నమస్తే తెలంగాణ
సిద్దిపేట
13 | హైదరాబాద్, గురువారం 25 జనవరి 2024 | SIDDIPET

విద్యార్థుల్లో రక్తహీనత నివారణే లక్ష్యం

- వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ

సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం శివంపేటలో మాట్లాడుతున్న వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర

చౌటకూర్, జనవరి 24: విద్యార్థుల్లో రక్త హీనత నివారణే లక్ష్యంగా పనిచేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర సింహ పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా చౌట కూర్ మండలం శివంపేట జిల్లా పరిషతు ఉన్నత పాఠశాలలో బుధవారం 'అనీమియా ముక్త్' కార్యక్రమాన్ని ఆయన జ్యోతి వెలి గించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ ఏ విద్యార్థి కూడా రక్తహీనతతో బాధపడకూడదన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర వాప్తంగా నెల రోజులు ఈ కార్యక్రమం నిర్వహించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. రోజూ వంద నుంచి 300 మంది విద్యార్థులకు పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్య కుటుంబ సంక్షే మశాఖ కమిషనర్ ఆర్వీ కర్ణణ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 'అనీమియా విముక్త్' నిర్వ హిస్తున్నామన్నారు.జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ జిల్లాలో రక్తహీనత సమస్య లేకుండా నివారిద్దామన్నారు. కార్య క్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి గాయత్రీదేవి, అందోలు-జోగిపేట ఆర్డీవో పాండు, ఎంపీ డీవో జయలక్ష్మి, తహసీల్దార్ ఈశ్వరీరాణి, సర్పంచ్ రాజిరెడ్డి, ఎంపీటీసీ కిరణ్‌గౌడ్, చౌటకూర్, పుల్కల్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు నత్తి దశరత్, దుర్గారెడ్డి, నాయ కులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుశేఖర్‌రెడ్డి, వెండి కోలు రాములు, ఈశ్వర్‌గౌడ్, పార్కుల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి ఇబ్బంది లేకుండా చూస్తాం

అటవీ, దేవాదాయశాఖల మంత్రి కొండా సురేఖ

తొగుట మండలంలోని మల్లన్న సాగర్ ప్రధాన కాల్వకు నీటిని విడుదల సందర్భంగా స్విచ్స్ ఆన్ చేస్తున్న మంత్రి కొండా సురేఖ

తొగుట, జనవరి 24: రైతులకు సాగునీటి ఇబ్బంది లేకుండా చూస్తామని రాష్ట్ర అటవీ, దేవాదాయశాఖల మంత్రి కొండా సురేఖ అన్నారు. మండలంలోని మల్లన్నసాగర్ ప్రాజె క్టు నుంచి ప్రధాన కాల్వకు బుధవారం రాత్రి ఆమె నీటిని విడుదల చేశారు. అనంతరం తొగుటలో గ్రామ పంచాయతీ, కస్తూర్బాపాఠ శాల, పాఠశాల డైనింగ్‌హాల్, రైతు వేదిక భవ నాలు, వాటర్ ట్యాంకులను ఆమె ప్రారంభిం చారు. అంతకు ముందు ఆమె రంగనాయక సాగర్ నుంచి కాల్వలకు నీటిని విడుదల చేశా రు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అ మలు చేస్తామన్నారు. యాసంగి పంటలు ఎండిపోకుండా చూడాలని అధికారులను ఆ దేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమన్నారు. బాలికల దినోత్సవం సం దర్భంగా కస్తూర్బాగాంధీ బాలికల పాఠశా లను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నా రు. కార్యక్రమంలో సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, కాళేశ్వరం ఈఎన్‌సీ హరి రామ్, నీటిపారుదలశాఖ ఈఈ సాయిబాబా, డీఈఈ శ్రీనివాస్, దుబ్బాక, సిద్దిపేట నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీలు చెరుకు శ్రీని వాస్‌రెడ్డి, పూజల హరికృష్ణ, ఎంపీపీ గాంధారి లతానరేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అక్కం స్వామి, సర్పంచ్ కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు గ్రహణం

కంగ్టిలో ఎస్‌డీఎఫ్ కింద మంజూరైన కమ్యూనిటీ హాల్ పనులు నిలిచిపోయిన దృశ్యం

- కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన వందలకోట్ల పనులు నిలిపివేత
- రూ.231 కోట్ల ఎస్‌డీఎఫ్ పనులను ఆపిన కాంగ్రెస్ ప్రభుత్వం
- పంచాయతీలు, పీహెచ్‌సీ భవనాలు, సీసీరోడ్ల పనులకు బ్రేక్
- అదేబాటలో ఎంఆర్‌ఆర్, ఎఫ్‌డీఆర్ పనులు
- 150 పాఠశాలల్లో అటకెక్కనున్న 'మన ఊరు-మనబడి' పనులు

పంచాయతీరాజ్ శాఖలో ప్రారంభంకాని పనుల నిలిపివేతకు ప్రభుత్వం ఆదేశం

మున్సిపాలిటీల్లో ఎస్‌డీఎఫ్ పనుల కొనసాగింపు లేనట్టే

సంగారెడ్డి జిల్లాలో ఆగిన అన్ని అభివృద్ధి పనులు

సంగారెడ్డి, జనవరి 24 (నమస్తే తెలంగాణ): సంగారెడ్డి జిల్లాలో కేసీఆర్ సర్కారు చేపట్టిన అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం మోకాలడ్డుతోంది. కేసీఆర్ సర్కారు మంజూరు చేసిన పనులను ఎక్కడికక్కడ నిలిపివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం హుకుం జారీ చేసింది. దీంతో జిల్లాలో వందలకోట్ల అభి వృద్ధి పనులకు గ్రహణం పట్టింది. ప్రజల కోసం కేసీఆర్ సర్కారు మంజూరు చేసిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా అడ్డుకోవడంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్నది.సర్కారు తీరుపై జిల్లాలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మండిపడుతున్నారు. కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన పను లను పూర్తిచేయాలని, పథకాలను కొనసాగించాలని ఇటీవల జరిగిన జడ్పీ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పంచాయతీలు, పీహెచ్‌సీ, కమ్యూనిటీ భవ నాల నిర్మాణ పనులు నిలిచిపోయాయి. 'మనఊరు-మనబడి' పాఠశాలల అభివృద్ధి పనులు అటకెక్కాయి. రహదారుల మరమ్మతు పనులు, మురుగుకా ల్వల నిర్మాణ పనులు పూర్తిగా నిలిపివేశారు. జిల్లాలో పంచాయతీరాజ్ ద్వారా వేర్వేరు పథకాల కింద వందల కోట్ల రూపాయలతో చేపట్టాల్సిన 1328కి పైగా పనులను నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

వందల కోట్ల ఎస్‌డీఎఫ్ పనుల నిలిపివేత

కేసీఆర్ సర్కార్ ఎస్‌డీఎఫ్ కింద మంజూరు చేసిన అభివృద్ధి పనులను నిలిపివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో సంగా రెడ్డి జిల్లాలో పంచాయతీరాజ్‌శాఖకు సంబంధించి రూ.231 కోట్ల ఎస్‌డీ ఎఫ్ పనులకు బ్రేక్‌పడింది. సంగారెడ్డి జిల్లాలోని 647 పంచాయతీల్లో అభి వృద్ధి పనుల కోసం కేసీఆర్ సర్కార్ రూ.291.87 కోట్ల ఎస్‌డీఎఫ్ (ప్రత్యేక అభివృద్ధి నిధులు) విడుదల చేసింది. అందులో ఇప్పటి వరకు రూ.60.33 కోట్ల నిధులు ఖర్చు కాగా, ఇంకా రూ.231.54 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులు ఖర్చు చేయాల్సి ఉంది. ఎస్‌డీఎఫ్ పనులు నిలిపివేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించడంతో పురోగతిలో ఉన్న, ప్రారంభంకాని రూ.231 కోట్ల విలు వైన ఎస్‌డీఎఫ్ పనులు నిలిచిపోనున్నాయి. జిల్లాలోని ఐదు నియోజకవ ర్గాల్లో ఎస్‌డీఎఫ్ ద్వారా బీటీ రోడ్ల పునరుద్ధరణ కోసం కేసీఆర్ సర్కార్ రూ.155.72 కోట్లు విడుదల చేసింది. వీటితో జిల్లాలో 428.45 కిలోమీ టర్ల పంచాయతీరాజ్ రోడ్లు పునరుద్ధరించాలి ఉంది. కానీ, ఇప్పటి వరకు 17.20 కిలోమీటర్ల రోడ్డు పనులు మాత్రమే పూర్తయ్యాయి. ఇంకా 411.25 కిలోమీటర్ల రోడ్ల పునరుద్ధరణ పనులు జరగాల్సి ఉంది. జిల్లా లోని 647 పంచాయతీల్లో ప్రతి పంచాయతీకి రూ.20 లక్షల చొప్పున రూ.136.15 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులను కేసీఆర్ సర్కార్ విడుదల చేసింది. ఈ నిధులతో గ్రామాల్లో మురుగుకాల్వలు, ఇతర అభివృద్ధి పనులు చేప ట్టాల్సి ఉంది. జిల్లాలో మొత్తం రూ.136.15 కోట్లతో 2,723 పనులు చేప ట్టాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ.60.33 కోట్లతో 1612 పనులు పూర్త య్యాయి. ఇంకా 1111 పనులు పూర్తి కావాల్సి ఉంది. సంగారెడ్డి జిల్లా లోని ఎనిమిది మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనుల కోసం కేసీఆర్ సర్కార్ రూ.250 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులు విడుదల చేసింది. ఎనిమిది మున్సిపా లిటీల్లో ఇంకా రూ.150 కోట్ల వరకు ఎస్‌డీఎఫ్ పనులు పూర్తి కాలేదు. ఈ పనులు కొనసాగింపుపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఏసీడీపీ, ఎంఆర్ఆర్, ఎఫ్‌డీఆర్ పనులకు మంగళం..

కేసీఆర్ సర్కారులో పంచాయతీరాజ్ శాఖ మంజూరు చేసిన నియోజకవర్గ అభివృద్ధి కార్యక్ర మం(సీడీపీ), రోడ్ల మరమ్మతులు (ఎంఆర్ఆర్), ఫ్లడ్ డ్యామేజ్ మరమ్మతు పనులు (ఎఫ్‌డీఆర్) పను లను ప్రభుత్వం నిలిపివేసింది. వీటితో పాటు పంచా యతీరాజ్ శాఖ చేపట్టిన హెల్త్ సబ్‌సెంటర్లు, 'మన ఊరు-మనబడి' కింద పాఠశాలల పునరుద్ధరణ పనులను నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. పీఎంజీఎస్‌వై, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ నిధులతో చేప ట్టాల్సిన పనులను నిలిపివేయాలని సూచించింది. సంగారెడ్డి జిల్లాలోని ఐదు నియోజవర్గాల్లో అభివృద్ధి కోసం సీడీపీ ద్వారా కేసీఆర్ సర్కార్ రూ.39.94 కోట్లతో 664 పనులు మంజూరు చేసింది. ఇందులో ఇప్పటి వరకు రూ.5.06 కోట్లతో 167 పనులు పూర్త య్యాయి. 235 పనులు పురోగతిలో ఉండగా, ఇంకా 262 పనులు ప్రారంభం కాలేదు. ప్రారంభంకాని 262 అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. 'మనఊ రు-మనబడి' కార్యక్రమం ద్వారా జిల్లాలో 329 పాఠశాలల పునరుద్ధరణకు రూ.126.37 కోట్ల నిధు లను విడుదల చేసింది. ఇందులో రూ.51.84 కోట్లతో 178 పాఠశాలల్లో పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయి. ఇంకా 151 పాఠశాలల్లో పనులు జర గాల్సి ఉండగా కాంగ్రెస్ సర్కార్ ఈ పనులను నిలిపి వేయాలని పంచాయతీరాజ్ శాఖకు సూచించింది. పంచాయతీరాజ్ రోడ్ల మరమ్మతుల (ఎంఆర్ఆర్)కు సంబంధించి కేసీఆర్ సర్కార్ రూ.56.30 కోట్ల నిధులు విడుదల చేసింది. ఇందులో రూ.1.68 కోట్లతో 15 పనులు పూర్తయ్యాయి. ఇంకా 44 పనులు పూర్తి కావాల్సి ఉండగా ఈ పనులను నిలిపి వేయాలని పంచాయతీరాజ్ అధికారులకు కాంగ్రెస్ సర్కార్ అల్టిమేటం జారీచేసింది. ఫ్లడ్ డ్యామేజ్ మర మ్మతు పనులు(ఎఫ్‌డీఆర్) ద్వారా సంగారెడ్డి జిల్లాకు కేసీఆర్ సర్కార్ రూ.37.48కోట్లు విడుదల చేసింది. ఈ నిధుల్లో ఇప్పటివరకు రూ.93.20 లక్షలతో ఏడు పనులు పూర్తికాగా, 31 పనులు పూర్తి కావాల్సి ఉంది. ఈ పనులనూ ప్రభుత్వం నిలిపివేసింది. పీఎంజీఎస్‌వై కింద చేపట్టాల్సిన రహదార్లు, బ్రిడ్జిల నిర్మాణాలకు సంబంధించి రెండు పనులు, ఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా 57 పనులు ప్రారంభం కాలేదు. డీఎంఎఫ్‌టీ నిధులతో చేపట్టాల్సిన 138 అభివృద్ధి పనులు ఇంకా ప్రారంభంకాలేదు. ప్రారంభం కాని 1328 అభివృద్ధి పనులు సైతం అటకెక్కాయి. కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టాల్సిన ఎస్‌డీఎఫ్, ఎంఆర్ఆర్, ఎఫ్‌డీఆర్ పను లను నిలిపివేయడంపై జిల్లాలోని బీఆర్ఎస్ ఎమ్మె ల్యేలు చింతా ప్రభాకర్, మహిపాల్‌రెడ్డి, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతికిరణ్, భూపాల్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ సర్కారు మంజూరు చేసిన అభివృద్ధి పనులను నిలిపివేయ కుండా యథావిధిగా కొనసాగించాలని ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

సిర్గాపూర్ మండలం కిషన్‌నాయక్ తండా వద్ద రెండు నెలలుగా నిలిచిపోయిన రహదారి వంతెన నిర్మాణ పనులు

రెవెన్యూ అధికారులు

ప్రభుత్వ భూములు గుర్తించాలి



నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డిని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

- సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి
- ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి
- పెద్దశంకరంపేట మండల సర్వసభ్య సమావేశం

పెద్దశంకరంపేట, జనవరి24: రెవెన్యూ అధికారులు పెద్దశంకరంపేట మండలంలోని ప్రభుత్వ భూములు గుర్తించాలని నారాయ ణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరి షత్ కార్యాలయంలో ఎంపీపీ జంగం శ్రీని వాస్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పెద్దశంకరంపేట పట్టణ శివారులో సర్వేనంబర్ 1, 258, 217, 237లో ఎవరైనా భూములు ఆక్రమిస్తే వాటిని గుర్తించి నోటీసులు అందజేయాల న్నారు. పెద్దశంకరంపేట పట్టణంలో బీసీ గురుకుల పాఠశాల, ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకు ప్రభుత్వ భూములు గుర్తించాల న్నారు. గత ఐదేండ్ల రికార్డులు తీసి ఎవరైనా అక్రమంగా నిర్మాణాలు చేపడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ గ్రేసీబా యికి సూచించారు. గ్రామాల్లో పర్యటించి సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యేను ప్రజా ప్రతినిధులు సన్మానించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ లక్ష్మి, ఎంపీడీవో రఫీకున్నీసా, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఘనపూర్ ఆయకట్టుకు సింగూరు నీటి విడుదల

పుల్కల్, జనవరి 24: బాగారెడ్డి సింగూరు ప్రాజెక్టు నుంచి నీటి పారుదల శాఖ అధికా రులు బుధవారం ఘనపూర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగా జలవిద్యుత్ కేంద్రం నుంచి 2,667 క్యూసెక్కుల నీటిని దిగువకు విడు దల చేశామని నీటి పారుదలశాఖ డిప్యూటీ డీఈ నాగరాజు తెలిపారు. నది పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు, రైతులు, గొర్లకాపరులు అటు వైపు వెళ్లకూడదని హెచ్చరించారు. ప్రాజెక్ట్ సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 24టీఎంసీ నీరు నిల్వఉన్నట్లు అధి కారులు తెలిపారు.



సింగూర్ జల విద్యుత్ కేంద్రం గేటు ఎత్తడంతో దిగువకు వెళ్తున్న నీరు

సరిహద్దు పల్లెల్లో జోరుగా మట్కా

- జహీరాబాద్, న్యాల్‌కల్, కోహీర్, మొగుడంపల్లి మండలాల్లో నిర్వహణ
- రాజోల అడ్డాగా జోరుగా మట్కా
- నిత్యం చేతులు మారుతున్న లక్షల రూపాయలు
- డబ్బులు పోగొట్టుకుని రోడ్డున పడుతున్న పేదలు
- చోద్యం చూస్తున్న పోలీస్ శాఖ

జహీరాబాద్,జనవరి 24: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రాంతం మట్కాకు అడ్డాగా మారింది. కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దున జహీరాబాద్ డివిజన్‌లోని గ్రామాల్లో జోరుగా మట్కా సాగుతోంది. న్యాల్‌కల్ మండలంలోని రాజోల మట్కాకు అడ్డాగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి. మట్కా నివారించడంలో పోలీసులు కఠినంగా వ్యవహరించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. జహీరాబాద్ పట్టణ ఎస్సై ఆధ్వర్యంలో వారంలో ఇద్దరిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.2.20లక్షలు స్వాధీనం చేసుకుని ఇద్దరి సెల్‌ఫోన్‌లు సీజ్ చేశారు. న్యాల్‌కల్ మండలం మట్కా, పత్తా లాటకు అడ్డాగా మారినా అక్కడి పోలీసులు చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో వ్యవ సాయ బావుల వద్ద అడ్డాలు ఏర్పాటు చేసి పత్తాలాట, మట్కా నిర్వహిస్తున్నా చర్యలు తీసుకోవడం లేదని పోలీస్‌శాఖపై ఆరోపణలు వస్తున్నాయి. కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన మట్కా నిర్వాహకులు రాజకీయ నాయకులు, పోలీసులు, కొందరి అండదండలతో మట్కా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఎంతో మంది పేదలు మట్కా ఆడి నష్ట పోతుండగా.. నిర్వాహకులు మాత్రం ప్రతి రోజు రూ. లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. జహీరాబాద్ డివిజన్‌లో ప్రతిరోజు మట్కా డబ్బులు పెద్దఎత్తున చేతులు మారుతు న్నాయి. రాత్రి వరకు జరిగే నంబర్ల ఆటకు రూపాయికి రూ.80 చెల్లిస్తుండగా, పాన్ నంబర్ పేరిట క్లోజింగ్ నంబరుకు జరిగే జూదానికి రూపాయికి ఎనిమిది రూపాయలు చెల్లిస్తున్నారు. ఓపెనింగ్, క్లోజింగ్ అంకె లంటూ మట్కా జడలు విప్పుతోంది. మట్కా వ్యసనం బారినపడి అనేక మంది పేదలు జీవి తాలను నాశనం చేసుకుంటున్నారు. తక్కువ డబ్బులతో ఎక్కువ సంపాదించవచ్చన్న ఆత్యాశతో పేద, మధ్య తరగతి ప్రజలతో పాటు ధనికులు సైతం ఈ వ్యసనానికి అల వాటు పడి ఉన్నదంతా పోగొట్టుకుని రోడ్డున పడుతున్నారు.

ఆన్‌లైన్‌లో మట్కా నిర్వహణ, చెల్లింపులు..

కాలానుగుణంగా మట్కా నిర్వాహకులు కొత్త సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. గతంలో మట్కా నిర్వాహకులు రహస్య ప్రాంతాల్లో ఉండి కాగితాలపై నంబర్లు రాసు కునే వారు.నంబర్లు రాసిన కాగితాలను ప్రధాన నిర్వాహకులు తీసుకెళ్లేవారు. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అంతా ఆన్‌లైన్ వేదికగా దందాను నిర్వాహకులు నడిపిస్తు న్నారు.కొంతమంది నిర్వాహకులు కొన్నిచోట్ల చిట్టీల్లో నంబర్లు రాసుకుంటుండగా, మరికొం దరు సెల్‌ఫోన్ ద్వారా ఆడుతున్నారు. సెల్‌ఫో న్‌లో చెప్పిన నంబరును నిర్వాహకులు నమోదు చేసుకుంటున్నారు. డబ్బులు చెల్లిం పులు సైతం ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. దీంతో ఎవరికీ అనుమానం రాకుండా గుట్టు చప్పుడు కాకుండా మట్కా నడపిస్తున్నారు.

గ్రామాల్లో విస్తరిస్తున్న మట్కా...

జహీరాబాద్, న్యాల్‌కల్ మండలాలకు చెందిన మట్కా నిర్వాహకులు జిల్లాలో పలువురితో సంబంధాలు పెట్టుకుని నడిపి స్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో మట్కా కొన్ని గ్రామాలకే పరిమితం కాగా, ప్రస్తుతం మరిన్ని గ్రామాలకు విస్తరిస్తోంది. జహీరాబాద్ పట్టణంలో సుభాష్‌గంజ్, శాంతినగర్, అల్లీపూర్, పస్తాపూర్, హౌసింగ్ బోర్డు కాలనీ, నాగులకట్ట, అల్లాన ఫ్యాక్టరీ సమీపంలో మట్కా నిర్వా హకులు ఉన్నట్లు సమాచారం. న్యాల్‌కల్, ఝరా సంగం,కోహీర్, మొగుడంపల్లి మండలాల్లో మట్కా విస్తరించిందనే ఆరోపణలు ఉన్నాయి. నిర్వాహకులు రహస్య ప్రాంతా లను ఎంపిక చేసుకుని నిర్వహిస్తున్నట్లు సమాచారం. న్యాల్‌కల్ మండలంలోని రాజోల కేంద్రంగా మట్కా నడుస్తున్నట్లు తెలిసినప్పటికీ పోలీసులు చర్యలు తీసుకో వడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. పోలీ సులు చిన్న చిన్న మట్కా నిర్వాహకులను పట్టుకుని అరెస్టు చేస్తున్నారనే తప్ప పెద్ద నిర్వాహకులపై చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రధాన నిర్వాహకు లను అరెస్టు చేసేందుకు పోలీ సులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారో అర్థం కావడం లేదని ప్రజలు చర్చించు కుంటున్నారు. జహీరాబాద్ డివిజ న్‌లో మట్కా నిర్వాహ కులను అరెస్టు చేసిన వివ రాలు పోలీసులు వెల్లడిం చడం లేదు. అంతా గోప్యంగా ఉంచుతు న్నారు. దీంతో పలు అనుమానాలకు దారితీ స్తున్నది.

చర్యలు తీసుకుంటాం..

జహీరాబాద్ డివిజన్‌లో మాట్కాను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నాం. మాట్కా పై ప్రత్యేక నిఘా పెట్టాం. మాకు అందిన సమాచారంతో దాడులు చేసి నిర్వాహకులను అరెస్టు చేస్తున్నాం. ప్రధాన నిర్వాహకులపై నిఘా ఉంచాం. ఆన్‌లైన్‌లో మాట్కా నిర్వహణ చేయడంతో నిర్వాహకులను అరెస్టు చేసేందుకు ఆవకాశం లేకుండ పోయింది. జహీరాబాద్ పట్టణంలో మాట్కా నిర్వహిస్తున్న వారిని అరెస్టు చేశాం. న్యాల్‌కల్‌లో మండలంలో మాట్కా నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

– రఘు, జహీరాబాద్ డీఎస్పీ

బాల్య వివాహాలను అరికట్టాలి

మెదక్, జనవరి 24 (నమస్తే తెలంగాణ) : బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని మెదక్ కలెక్టర్ రాజర్షి షా సూచించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమా వేశ మందిరంలో బుధవారం జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ బాలికల దినోత్స వాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలె క్టర్ రాజర్షి షా మాట్లాడుతూ..ఆడపిల్లలను రక్షించడం, చదివించడం వల్ల సమాజంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. సమా జంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆడ పిల్లలు వివక్షకు గురవుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ వివక్షలేని సమాజాన్ని నిర్మిం చాలన్నారు. అమ్మాయిలు సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని, బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. కలెక్టర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు.అనం తరం బేటీ బచావో- బేటీ పడావో క్యాలెం డర్, కేరియర్ గైడెన్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇద్దరు అడపిల్లలు ఉన్న తల్లిదండ్రు లకు సన్మానం చేశారు. రాష్ట్ర స్థాయి బాక్సిం గ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన ఎస్సీ బాలికల హాస్టల్‌కు (నర్సాపూర్) చెందిన మలోతు శ్రీల తను అభినందించి, శాలువాతో సన్మానిం చారు. అదనపు కలెక్టర్ రమేశ్, అదనపు ఎస్పీ మహేందర్, డీఆర్‌వో పద్మశ్రీ, డీఈవో రాధాకిషన్, డీఎంహెచ్‌వో చందునాయక్, సూపర్ వైజర్స్, చైల్డ్ లైన్ కోర్డినేటర్లు, వివిధ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు, వివిధ ఎన్జీవోల అధికారులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మెదక్ కలెక్టరేట్‌లో విద్యార్థినులకు జ్ఞాపికలు అందజేస్తున్న కలెక్టర్ రాజర్షి షా

సిద్దిపేట కలెక్టరేట్‌లో మాక్‌డ్రిల్

సిద్దిపేట అర్బన్, జనవరి 24 : ప్రమా దాలు జరిగినప్పుడు, విపత్తు ఆపద వచ్చిన ప్పుడు, ఉగ్రవాదులు దాడి చేసినప్పుడు, రేడి యేషన్ విడుదలైన సందర్భంలో బాధిత వ్యక్తులను రక్షించడం, సిబ్బంది సురక్షితంగా విధులు నిర్వహించడం వంటి అంశాలపై బుధవారం సిద్దిపేట కలెక్టరేట్‌లో 10వ బెటా లియన్ ఎన్‌డీఆర్ఎఫ్ బృందం మాక్ డ్రిల్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి మాట్లాడారు. దేశంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన ప్పుడు, పరిశ్రమలు, కర్మాగారాలు, భూగర్భ గనుల్లో ప్రమాదాలు జరిగినప్పుడు, ఉగ్రవా దులు దాడి చేసినప్పుడు ప్రజలను రక్షించేం దుకు ఎన్‌డీఆర్ఎఫ్ బృందం తక్షణమే స్పందించి విశేష సేవలు అందిస్తుందన్నారు. నాలుగు దశాబ్దాల క్రితం భోపాల్‌లోని ఓ ఫ్యాక్టరీలో రేడియేషన్ విడుదలై మనుషులు, జంతువులు, పక్షులు, గాలి, వాతావరణంపై అది ఎలా ప్రభావం చూపిందో.. అలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు ఎలా రక్షించుకోవాలో ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అర్థమవుతుందన్నారు. కార్యక్రమంలో 10వ బెటాలియన్ ఎన్‌డీఆర్ ఎఫ్ అడిషనల్ ఎస్పీ దామోదర్‌సింగ్, ఇన్‌స్పె క్టర్ గౌతమ్‌కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దిపేట కలెక్టరేట్ వద్ద మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది